'అవధాని చూడామణి' శ్రీ కడిమిళ్ళ వరప్రసాదు

శతావధాన సంచిక

త్రివేణి

నృత్యగీత సాహిత్య కళావేదిక
అమలాపురం
1987

'అవధాని చూడామణి' శ్రీ కడిమిళ్ళ వరప్రసాదు

శతావధాన సంచిక

త్రివేణి
నృత్య గీత సాహిత్య కళా వేదిక
అమలాపురం
1987

కడిమిళ్ళ వరప్రసాదు శతావధాన సంచిక

ప్రతులు : 1000

వెల : రు. 10-00

ప్రతులకు :-

'త్రివేణి'

నృత్య గీత సాహిత్య కళావేదిక

శ్రీరామనగర్

అమలాపురం - 533 201

ముద్రణ :-

అరుణశ్రీ ప్రింటి గ్ అండ్ బైండింగ్ వర్క్సు,

గాంధీబజార్, అమలాపురం.

ఫోన్ : 419

ఆవాహనగీతం



స్వాగతం శుభస్వాగతం ఘనస్వాగతం త్రివేణీ!
నృత్య గీత సాహితీ సుధాతరంగిణీ-కలాతరంగిణీ!

—o—

ఇదె అర్ఘ్యం ఇదె పాద్యం
సిరి చందనం
ఇదే గేయధూపం - ఇదే కావ్యదీపం
సరసిజసింహాసనం!
స్వాంతసుమసమర్పణం!

-**-

నవ్యభావ రస పులకిత దివ్యజీవనీ
భవ్యయోగివర వరేణ్య నాదామృతవర్షిణీ
రసానందవర్షిణీ - రసికజనాకర్షిణీ
రమ్యార్థప్రతిపాదక శబ్దహర్షిణీ!

—*—

సత్యం శివం సుందరం - నీ దివ్యరూపసద్గుణం
లలిత మధుర రుచిరం - నీ దివ్యచరితం
శ్రుతిలయ సంసేవిత నుతనూపురస్వనీ
శ్రుతిపథ కవికీర్తిత శుభసంచారిణీ

ఇదే స్వాగతాంజలి! రమ్యగీతాంజలి!
సంగీత సాహిత్య శోభాంజలి!

— మార్గశీర్ష

శతావధాన సారథ్య సంఘం

సర్వశ్రీ

డాక్టర్ గుత్తుల దేవీమీనాక్షి

కందుకూరి పుండరీకాక్షుడు

వక్కలంక వెంకటరావు

జె. ఎస్. ఆర్ భాస్కరశర్మ

కూచిమంచి మల్లపరాజు

డాక్టర్ బి. శ్యామలరావు

డాక్టర్ బి. వి. రమణమూర్తి

ద్వా. నా. శాస్త్రి

కొల్లూరి సుబ్బారావు

మంగిపూడి వెంకట్రావు

పి. వి. వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు

పి. డి. వి. రామచంద్రుడు

డాక్టర్ కె. హనుమంతరావు

ఎస్. ఎమ్. వి. ఆర్. జి. కృష్ణస్వామి

కూచి సాయా శంకర్

కార్యక్రమం

ప్రారంభోత్సవం :

జూన్ **13, 1987** శనివారం ఉదయం **8** గంటల **6** నిమిషాలకు

ప్రారంభకులు : **శ్రీ పతివాడ సూర్యనారాయణ**
డిప్యూటీ కమీషనర్, కమర్షియల్ టాక్సెస్-కాకినాడ

ముఖ్యాతిథి : **శ్రీ జ్యోతుల సీతారామమూర్తి,**
మున్సిపల్ ఛైర్మన్, కాకినాడ.

సభాధ్యక్షులు : "అవధాని సమ్రాట్"
శ్రీ రావూరి వెంకటేశ్వర్లు (కొవ్వూరు)

శతావధాని : "భారతీపుత్ర" "శతావధాన సార్వభౌమ"
శ్రీ కడిమిళ్ళ వరప్రసాదు, ఎం. ఏ.,
(నరసాపురం)

పర్యవేక్షకులు : "అవధాన సరస్వతి"
డాక్టర్ బేతవోలు రామబ్రహ్మం
రీడరు, తెలుగు విభాగం, నాగార్జున విశ్వవిద్యాలయం

ధర్మసందేహాలు : "ఉపన్యాసకేసరి"
శ్రీ ఉషశ్రీ (విజయవాడ)

శతావధానం :

జూన్ 13 శనివారం మధ్యాహ్నం 3 గ॥లకు ద్వితీయ సమావేశం
జూన్ 14 ఆదివారం ఉదయం 9 గంటలకు తృతీయ సమావేశం
,, ,, మధ్యాహ్నం 3 గంటలకు చతుర్థ సమావేశం
,, ,, సాయంకాలం 4-30 గంటలకు సమ్మానసభ.

తొలినుండి

శ్రీ రమ్యాష్ట శతావధానములలోఁ జెన్నొందు అష్టావధా
నారంభంబిది శ్రోతకున్ గడువినోదార్హంబు నీషన్మనో
భారంబౌను; శతావధానమనఁ జెప్పన్ శక్యమే కష్ట వి
స్తారంబియ్యది చేయునట్టి కవి యేతన్మాత్రుఁడే చూడఁగన్

—శతావధాని శ్రీ వేలూరి శివరామశాస్త్రి

అవధానం అచ్చంగా ఆంధ్రుల ఆస్తి. అష్టావధానం అందరకు చిరపరిచితమే. వేదశాస్త్ర కళానిలయమైన మన కోనసీమలో శతావధానక్రతువు నిర్వహించడం మాత్రం అపూర్వమే! ఏ ప్రభుత్వమో, విశ్వవిద్యాలయ సంస్థలో నిర్వహించవలసిన బృహత్తర కార్యక్రమాన్ని 'త్రివేణి' చేపట్టింది.

అది 1987 జూన్ 13, శనివారం. ఆరోజు కోనసీమ సాహిత్య చరిత్రలో అపూర్వపర్వం. ఈ తరం ప్రజలెవ్వరూ చూడని శతావధానమహోత్సవం. ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఆంధ్రదేశం నలుమూలలనుంచి అతిథి అభ్యాగతులు విచ్చేశారు. శ్రీ కోనసీమ భానోజీరామర్సు కళాశాల ప్రాంగణంలో అంకురార్పణ జరిగింది. తరువాత శతావధాన కార్యక్రమం రెండురోజులపాటు శ్రీ సత్యసాయి కళ్యాణ ప్రాంగణంలో - అతిరథమహారథుల సమక్షంలో - వేలాది ప్రజల ఆనందోత్సాహాలమధ్య శ్రీ కడిమిళ్ళ వరప్రసాదశతావధాని 50 సమస్యల్ని, 25 వర్ణనల్ని, 25 ఆశువుల్ని - ఉషశ్రీగారి అప్రస్తుత ప్రసంగాన్ని అధిగమిస్తూ - అలవోకగా అనర్గళంగా అసాధారణ ధారణతో, ధారతో శతావధానాన్ని శ్రవణపర్వంగా నిర్వహించారు. 'అవధాని సమ్రాట్' శ్రీ రాపూరి వెంకటేశ్వర మహోదయులు సభాపతికాగా, శ్రీమాన్ అత్తిలి గోపాలకృష్ణమాచార్యులవారు ముఖ్యాతిథికాగా, డాక్టర్ బేతవోలు రామబ్రహ్మంగారి అకుంఠిత సారథ్యంలో ప్రాశ్నికులకు సారస్వత సంతర్పణ జరిగింది.


'త్రివేణి' అనుమతితో డాక్టర్ బేతవోలు రామబ్రహ్మంగారు కవిపండితుల సమక్షంలో శతావధాని వరప్రసాదుకు 'అవధాని చూడామణి' బిరుదును ప్రసాదించారు. ఈ అపూర్వ మహోత్సవాన్ని చిరస్థాయిగా రాబోవుతరాలకోసం చిత్రీకరించి పదిలపరిచాం.

తమ అమృతహస్తాలతో ఈ సారస్వతజ్యోతిని వెలిగించి, నాందిపలికి ఈ శతావధాన సంచిక రూపుదిద్దుకొనడంలో సహకరించిన మాన్యవరులు శ్రీ పతివాడ సూర్యనారాయణ (డిప్యూటీ కమీషనర్, కమర్షియల్ టాక్సెస్, రిటైర్డు, కాకినాడ) మహోదారులకి, వారి సహచరులు శ్రీ బాలరాజు (డి. సి. టి. ఓ. అమలాపురం) గారికి, మాన్యమిత్రులు జె.ఎస్.ఆర్. భాస్కరశర్మగారికి, ది కిరణా & జనరల్ మర్చంట్స్ అసోసియేషన్, (రిజిష్టర్డు) అమలాపురం వారికి, 'త్రివేణి' ప్రత్యేక ధన్యవాదాలు సమర్పిస్తోంది

ఎందరో వదాన్యులు, వదాన్యశేఖరులు, త్రివేణి సభ్యులు, అభిమానులు సాహితీప్రియులు, సహృదయులు మా కార్యక్రమాలలో అడుగడుగునా అండదండలందిస్తున్నందుకు ముకుళిత హస్తాలతో కృతజ్ఞతలు చెల్లించుకుంటున్నాం. ఈ మహాక్రతువులో మా నిర్లక్ష్యానికి, అనవధానతకి గురైన మాననీయులు ఎవరైనా ఉంటే మన్నించమని వేడుకుంటూ — మున్ముందు మీ సహకారాన్ని మరీమరీ కోరుతున్నాం—

భవదీయ,
శతావధాన సారథ్య సంఘం.

శతావధాని గురించి...



పేరు : కడిమిళ్ళ వర ప్రసాదు

వయస్సు : 29 సం॥

స్వగ్రామం : ఏడిద (తూ. గో. జిల్లా)

తల్లిదండ్రులు : శ్రీమతి భారతి,
శ్రీ వేంకట్రామయ్యశాస్త్రిగారలు

విద్యాభ్యాసం : పొడగట్లపల్లి
(తూ॥ గో॥ జిల్లా)

డిగ్రీలు : ఎం. ఏ. (తెలుగు)

గురువులు : శ్రీపాద లక్ష్మీనారాయణశాస్త్రిగారు (వ్యాకరణం)
శ్రీ రావూరి వేంకటేశ్వరుగారు అవధానం)
శ్రీమాన్ అత్తిలి గోపాలకృష్ణమాచార్యులు (సాహిత్యం)

ఉద్యోగం : నరసాపురం, టైలర్ హైస్కూలులో తెలుగు పండితుడు

శతావధానాలు - 5
అష్టావధానాలు - 129
నేత్రావధానాలు - 25
చతుర్గుణిత అష్టావధానం - 1
అష్టాదశ అవధానం - 1
గేయావధానం - 1
ఆశు కవితా ప్రదర్శనలు - 10

రచనలు : సంగమేశ్వర శతకం, చింతాంబికాష్టకం, ఆంజనేయ శతకం, మధుజీవనము, భాగ్యనగర శతావధానం.

బిరుదులు : "అవధాని సార్వభౌమ", "అష్టావధాని సమ్రాట్" "నేత్రావధాని శేఖర", "భారతీపుత్ర", "అవధాని చూడామణి".



శ్రీ జానకీజాని
శ్రీ పతివాడ సూర్యనారాయణ
(డిప్యూటీ కమీషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్సెస్)
శ్రీ జ్యోతుల సీతారామమూర్తి
(మున్సిపల్ ఛైర్మన్, కాకినాడ.



ప్రాశ్నికులమధ్య శతావధాని శ్రీ కడిమిళ్ళ వరప్రసాదు

సమస్యాపూరణములు

1. శ్రీ వేదుల కామేశ్వరరావు, పెద్దాపురం.

శ్రీరమణీయరూపమున జెన్నలరారెడి శ్రీనివాసుడా
హారమటన్నచో ప్రణవమన్నది నిక్కమెరుంగుడయ్య సం
సారమునందునన్మునిగి జాణవుగావు పవిత్రమైన ఓయోం
కారము తీపియై సుఖముగా మురిపించెను భక్తబృందమున్.

---

2. శ్రీముక్కవల్లి సత్యనారాయణశర్మ, మోడేకుఱ్ఱు.

ఈమహి ధర్మతత్త్వములకెల్లను భంగముజేయనెంచి వి
ద్యామతులైనవారి నవధానతఁగూర్చెడి రక్కసుండు కాం
తామణిసీతఁగొన్నఫలితమ్ముగ నయ్యెడతాపరాభవ
ద్రాముడు రాజ్యమేలుతఱి రావణుడేయని యెంచిరందఱున్.

---

3. శ్రీ జి. సూర్యనారాయణమూర్తి, పైడిపర్రు.

అంచితబుద్ధిశాలిహృదయాంబుజముల్ వికసింపఁజేయగా
ప్రాంచితరూపశాలి గుణవైభవముల్ ప్రచురించువేళ ని
ర్వ్యంచితశక్తులైచనెడువారలునయ్యును శత్రుకోటికిన్
కంచము మంచమయ్యెగద కాకలుతీరిన యోధ్వకోటికిన్.

---

4. శ్రీ అబ్బిరెడ్డి పేరయ్యనాయుడు, రెడ్డిపాలెం.

అవధానమ్మున నేవిధానములు వ్యాహరించునోనేర్చి సం
స్తవనీయమ్మగు సత్కవిత్వమున భాషాశక్తిసాధించి శా
స్త్రవచోనిష్ఠను సాగుకాలమున కాంతాపుత్రలోకమ్మునే
యవధానుల్ మరువంగజెల్లును సమస్యాపూరణవ్యాపృతిన్.

5. శ్రీ వ. సూ. నా, అమలాపురం.

ఏమిచెప్పు వసంత నీకేలజంకు ?
నే శకారుడ వచ్చితి విప్రమతిని
భారతాన నశ్వత్థామ భాణమేయ
పీకె పీక కోకనుగోకి పిల్లఁదాకె.

---

6. డాక్టర్ రామడుగు వేంకటేశ్వరశర్మ, భీమవరం.

పలుకున్‌పల్కెఁద నాలకింపుమెపుడో వ్రాకుచ్చియున్నట్టిదే
చలమున్‌బూని పవిత్రతత్త్వమున సత్సంకల్పసిద్ధుండుగా
కలిమిన్ శాశ్వతమంచునెంచక యశఃకాయమ్ము నార్జింపుకో
వెలయాలేకద వంశవృద్ధికిరవౌ ప్రేమన్ ప్రసాదింపగన్.

---

7. డాక్టర్ జొన్నలగడ్డ మృత్యుంజయరావు, రాజమండ్రి.

శ్రీమద్భవ్యమనస్కుఁడై సుగుణసంసేవాగతిన్ సాగి వి
ద్యామాధుర్యముచిందునొందగల సద్యస్స్ఫూర్తిఁజేబట్టి స
త్ప్రామాణ్యమ్ము గడించెనెల్లెడ వియద్వాణ్యాలయమ్మందుషః
శ్రీ మాదిక్కన్ బటువాగ్వినోదకరులేరీ నేటికాలమ్మునన్.

---

8. డాక్టర్ శివలెంకప్రకాశరావు, కాకినాడ.

ఇమ్ముగ జాలరి తానుర
యమ్ముగ వేటాడి కూర్మమబ్ధిని దొరకన్
పిమ్మటఁగోయగ భయమే
కొమ్మకు వేపాలు పొడిచె కూర్మమువలనన్.

---

9. శ్రీ అద్దేపల్లి రామమోహనరావు, కాకినాడ.

అవితరసాధ్యమ్మియ్యది
గనుకను నేజెప్పుచుంటిఁగాంచుము కవిసూ
రనచెప్పిన కాశ్మీరపు
[1]వనిత వనితతోఁడ కలియ బాలిక కలిగెన్. (బాలికకు + అలిగెన్)

1. వనిత అనగా=వనమాలి.

10. శ్రీ చక్రావధానుల రెడ్డప్ప ధవేజీ, నరసాపురం.

నుదులందెంతటి తేజము
కదిమిళ్ళవధాని కెంతకండూతి యిటన్
అడుగుటకై రెడ్డప్పకు
నడుగడునకుం జివాళ్లై యామెతలౌచున్.

11. డాక్టర్ పోచిరాజు శేషగిరిరావు, పెద్దాపురం.

సంగరమందుగాని సరసమ్ములయందునగాని పూని శస్త్రున
స్త్రంగతుఁచేయఁగాని నిజసంతతిఁగాచుటయందుగాని ప్ర
జ్ఞంగనుపింపఁజేయగల జ్ఞానియయయ్యను వెన్నదోచునా
దొంగకు బ్రెమొక్కినన్ నవనిధుల్ లభియించు శుభంబుచేకురున్.

12. శ్రీ మేడూరి లక్ష్మీనారాయణ మూర్తి, పెద్దాపురం.

ఆమెతలౌచు నాంధ్రులకు నబ్బురమై యితరేతరస్థలా
రామములందు పల్కులను రాణమెయిన్ ఘటియించునట్టి యా
మామిడి, మల్లెతీగయునుమంతనమాడెడి నవ్వులాటలో
మామిడికొమ్మపై విరిసె మల్లెలుమొల్లలుగా తలోదరీ

13. శ్రీ శిష్ట్లా సూర్యనారాయణమూర్తి, అమలాపురం.

అవిరళభక్తితత్త్వములకంచులు ముట్టినవాడుకాగ గౌ
రవములుపొందగోరెడి విరాగి యిదేమివిచిత్రమాయె కా
ల్పవు బలుశస్త్రిముల్ మఱి హలాహలమయ్యెనుపీవిద్రుంచవే
చవటవిరోధినామజపసంగతిసంతతమంటపాడియే

14. శ్రీ మంగళంపల్లి రామనరసింహం, అమలాపురం.

అల్లరిచేయగాదు తమయాంతరమందలి సంతసమ్ము సం
పల్లవితాను రాగమున మాన్యవిఁదాతను సత్కరించి కా
సిల్లగ నెంచినారు దఱిఁజేరిరి యాతెలుగాణెమందునన్
పిల్లలుపెద్దలున్గలసి పేడనుపూసిరి తాతమూతికిన్

(తెలుగాణెము = తెలంగాణ)

15. శ్రీ పురాణపండ శ్రీనివాస్, రాజమండ్రి.

దర్భల్ చేఁగొనిపూని సప్తపది సందర్భమ్ములో ప్రేమనా
విర్భావమ్మొనరింపగా సరససంప్రీతిన్ ప్రపంచించి యా
స్వర్భూమిన్ మరపించు సౌఖ్యములనిచ్చల్ దేలగా చేయగా
గర్భాధానమునాడె; కల్గిరిసుతుల్ కంజాక్షికిన్ జంటగా

16. శ్రీ వెంపరాల శివబ్రహ్మశాస్త్రి, అమలాపురం.

అమితోత్సాహము జూపుచు
సుమమట్టుల ధనువునెత్తి చోద్యముగాగన్
రమణుడు దశరథభూపతి
కొమరుడుగుణి యల్లుడయ్యె గురుజనకునకున్

17. శ్రీ గుబ్బల మాధవమూర్తి, జగ్గన్నపేట.

ధీవైదుష్యముచూచి మెచ్చదగునెంతే స్పర్థఁజూపించినన్
ప్రావృట్కాలమువోలె వాదముల సంభారమ్ముముమ్మారుగా
గావింపం గమనింపగాపలయు సంఖ్యావత్త్వకాండాళి బో
టీవీలుండెను జూచిమెచ్చ మునివాటిన్ బూర్వకాలమ్మునన్

---

18. శ్రీ పోచిన పెద్దిరామసుబ్రహ్మణ్యం, దేవగుప్తం.

అవలీలన్ గవనంబు సెప్పుటకునై వ్యాసంగమున్ జేసి శా
స్త్రవచోవృద్ధిని మేళవించిసతతోత్సాహమ్ము సంధించి తాం
డవమున్ జేయగ వాణినాల్కతుదవీటన్ వీటనెందేవి గా
రవమే ముఖ్యము మీకుమాకు సభలో రాజిల్లుపెక్కంద్రకున్.

---

19. శ్రీ బులుసు సోమన్న, ఐ. పోలవరం.

సలలితనీలవర్ణుని విశాలమనస్స్థితి వించిమించి సం
కలితవిశేషశక్తిపలుకన్ బరతత్త్వములోనియుక్తి ని
చ్చలుగొను యాదవాళికి నిజమ్ము మనమ్ము వరమ్ముకాగ గో
కులధనమే మహాధనము కోట్లు గడించినలాభమున్నదే.

---

20 శ్రీ కందుకూరి శ్రీరామచంద్రమూర్తి, తూరంగి.

పలుకన్ డిండిమభట్టు తాఁబులియవహ్వ్రాచు శ్రీనాధుడై
పలికెన్ తాబుసగొట్టుచున్ తుదకు వైఫల్యమ్ము సంపత్తిగా
తొలగెన్ డిండిమభట్టు దిగ్విజయసంధానమ్ము గావించుచున్
పులినిన్ మ్రింగెను కోడెత్రాచుగని యంభోజాక్షి మోదమ్ముతోన్.

---

21. శ్రీ చోట్నీరు శ్రీరామమూర్తి. అమలాపురం.

ఎన్నటికేని ధర్మమునకెంతయు భంగము కల్గనీక వి
ద్వన్నయశాలియైన జనవల్లభుడున్నది రాజ్యమౌనొ యా
పన్నను రుక్మిణిన్ గొనె సుభద్రనుమన్ననచేసిమెచ్చు నా
యన్నను భర్తగాఁగొనిన యన్నులమిన్న యదృష్టరాశి యౌ

22. శ్రీ శ్రీపాద సూర్యనారాయణమూర్తి, అంబాజీపేట.

చుక్కయుఁ ప్రక్కనుండె, ననుచూడ్కుల చుక్కలు ప్రక్కఁజేరె, వే
మక్కువనీరఁజేరుచు సుమంబుల హారతులిచ్చిమెచ్చి సొం
పెక్కరమింపకాలము రహింపగఁగోరుచున్న యా
చుక్కలరాలె తల్పమున చోద్యముగా నెలరాజునవ్వగన్

23. శ్రీ వక్కలంక వెంకటనాగకిశోర్, మానేపల్లి.

కనకన విస్ఫులింగములకాంతులు కన్గవనుండివచ్చి చే
రిన తటినెవ్వరేనియు సరే గనఁజాలరు తేరిపార నె
వ్వని విషయంబునందు పటు బాహుబలమ్మున శత్రుకోటియే
వెనుకకుఁబోవు వాడె ఘనవీరుడనంబడు యుద్ధభూమిలో

24. శ్రీ కాశీభట్ల కామేశ్వరరావు, అమలాపురం.

చట్టులనుబిల్చి యొజ్జవిస్తారమతిని
వ్యాకరణపాఠమును జెప్ప నధివసించె
అధికిసరసన నిబుండున కవరతము
"అధి"యె ఇజున కర్ధాంగి యనగజెల్లు

25. శ్రీ వేదుల బాలకృష్ణమూర్తి, పెద్దాపరం

ఆతగులాట శమంతక
మాతతశక్తి నిరచించి యార్జించె ఖళా
సాత్రాజిత్తు దక్కె మురా
రాతికి రత్నంబుతోడ రమణీయుదౌరకెన్.

26 శ్రీ B A. R. S. శర్మ, శివకోడు.

సంతసమన్న భోగముల చాటునగానము రాజరాజ శు
ద్ధాంతములందు గానము మదాలసతన్ బొడగానవట్టిని
శ్చింతను బొందగోరెదవా చేయు మునీవు తపమ్ము ముక్తి సత్
కాంతనుగోరి మానవులు కానకునేగవలెన్ రయంబునన్

27. శ్రీ ఆదిరాజు వెంకటసుబ్రహ్మణ్యం, శివకోడు.

అలయని పొలయవివాదై
సలలితముగ జన్నమొకటి సల్పినవాడై
లౌలుతశ్వమాంసము తినెనా
కలిబాధ సహింపలేక కౌశికుడడలెన్

28 శ్రీ వెంపరాల వేంకటరామశాస్త్రి, అమలాపురం.

ధ్యానము జానిశత్వమును ధర్మము నావలిగట్టు జేర్చు నా
వైనమునందె యెల్లెదల పల్కిన పల్కులా సత్యమందె యె
వ్వానికి నట్టి గాంధియొక భవ్యమనస్కుడు తద్యశమ్మునన్
ప్రాణమువోసె మృత్యువట ప్రాయముమీరిన సత్యవాదికిన్

29. శ్రీ పి. నరసింహారావు, కేశనకుర్రు.

సుషమాన్విత ధీశక్తిని
దుషలన్ జూపింపకున్కి రూపితమతులై
విషమమ్మన్నది లేకని
"కషలకుగూర్చుండవింక కాలమ్మాయెన్"

30. శ్రీ S. S. శర్మ, కొత్తపేట.

బాసలు నేర్చినన్నాడ తగుభాగ్యముకావలెనంచునెంచి సం
వాసము సేసి. కింపురుషవాసమునన్ తలయొగ్గి యెందరో
కాసుకుదోసిలొగ్గి తమకావ్యములమ్మిరి; సత్కవీశ్వరల్
వాసముమొక్కవోని తగు విజ్ఞతనిచ్చిరి దైవతార్థమై

31. శ్రీ ఈమని భానుమూర్తి, రాజోలు.

ఓయెలనాగ! నేఁబలుకునొక్కటివల్కెదనాలకించి, వి
ద్యాయత మూర్తినంచునను నాంతరమందున విశ్వసింపుమా
ఈయెడఁగోవసీమననేటికినెందున నేవిఁగూడ, బెం
"కాయలు పండ్లుగావు మటి కాయలు కావటపండ్లు చిత్రమే"

32. శ్రీ A. R. K. శాస్త్రి, అమలాపురం.

అవ్వైనంబది యేమొ! పంచశరవిద్యాహృద్యసంభావనో
ద్భావమ్మున్ బొసరించుచున్ ప్రకృతి సత్కారమ్ముగానెంచి యెం
తేవిన్నాణముసూపి తెచ్చునది యేమేమీ! 'పరిష్కారపే
"టేఁ విన్యస్తకరాబ్జ యొక్కకలకంఠీరత్నయేతెలచెదిన్"

33. శ్రీ వడలి సుబ్బారాయఁడు, మల్లాం.

కనఁబడనీఁడు కాంతలను గంతుఁడెడందఁగలంచనేమొ, పా
వనిపలుకాలకింపఁగల భవ్యమనస్కత మున్నెలేదు, నా
శనమును గోరి బుద్ధి పెలుచన్ గొనెవక్రిత యట్టి, యింద్రజిత్
"జనకువిఁజంపినట్టి గుణశాలికి శత్రులు మ్రొక్కకుందురే"

---

34. శ్రీ పీసపాటి కృష్ణమూర్తి, అమలాపురం.

భగ్నములైన యత్నములు పల్మరుసేసెడి బుద్ధికల్గి, యు
ద్విగ్నమనస్కుఁడై విరులువేచఁగఁదాళఁగలేక కామసం
లగ్నత నొందు రావణుని లంకనుసోకియు సీత నంటగాన్
"అగ్నివడంకె నీభువిని నంగనలందరుఁ జూచుచుండగన్"

---

35. శ్రీ కొంపెల్ల సుబ్బారాయఁడు, శివకోడు.

అరరే! యెంతటివైపరీత్యమది దివ్యచ్ఛక్తి జాంఘాలికుం
డిరవై తానపవిత్ర తత్త్వమునకున్ హ్రీహీనుఁడై, భ్రష్టుఁడై
స్థిరమౌ సత్కవిగోపజాతికులమున్ ఛీకొట్టి, యవ్వారి! మా
"పురముల్' గూల్చిన న్యాయశాస్త్రముల తీర్పుల్ నేడు సంభావ్యముల్"

(సత్కవిగోపజాతి = సత్కవివృషభజాతి)

36. శ్రీ కొండపల్లి లక్ష్మీకాంతారావు, మోడేకుఱ్ఱు.

ఎంతకాలమాయె నేనేగి భామరో!
విన్న మొన్నకాదె నిజముసుమ్మ
వచ్చినాను గదవె! పండువ 'యీనాఁడు
"గణచతుర్థి' — నాఁడు ఫణిచతుర్థి"

---

37. కూచి కృష్ణప్రసాద్, అమలాపురం.

చీమల బొమ్మలు వేయుట
కై మనవాఁడిపుడు కుంచెనందిన యెడలన్
ఏమగు గానముల 'కాణా
"చీ,' మలకేనుఁగులు పుట్టుఁజిత్రము వింతే ।"

---

38. శ్రీ సామవేదం సత్యనారాయణమూర్తి, పేరూరు.

మసలుచునుండె వాఁడు మదమౌఢ్యమలీమసచిత్తుఁడౌచునా
యసురుల తేని రావణుని యాగడమెంచి. గమింపనెంచి, తా
నసమవిశేషశక్తిఁగొని యంజనపట్టి మహాద్రి క్రుంగఁగా
"వసుధ వడంకఁజేయఁగడు వైళమ లంకకునేగె సత్తటీన్"

---

39. శ్రీ T. B. S. శర్మ, అల్లవరం.

పంటను గొని సంతానపుఁ
దంటకుఁబెండ్లిండ్లుచేసి పంప నలుగురన్
జంటల్ 'సుమాస్త్రిఁదూసిన
"వింటివి'ఁ జూడ నలుగురకు వేవిళ్ళాయెన్"

---

40. శ్రీ కందుకూరి లక్ష్మీనరసింహమూర్తి, పిఠాపురం.

ఏటికివచ్చెఁ గోపమది యిందునినేల శపించియుంటే, వా
గ్ఝాటమునల్లి ఖాద్రిపద సంగతశుద్ధ చతురియందునె
ప్పాటను జూడ రాదనుచు, భర్తయ చంద్రధరుండటంచుఁదా
"నేటికి నొక్కమాఱగజ యీశ్వరుఁజూడదరుష్టచిత్తయై"

---

41. శ్రీ K. V. ప్రభాకరశర్మ, అమలాపురం.

అల్లిన బాణసంతతిని నాకసముందున నున్న రక్కసిన్
జెల్లఁగఁజేయనాయువును జేతను వింటినిఁదాల్చి దివ్యవి
ద్యల్లతఁబోలు శస్త్రము ప్రయోగముసేసి, 'సుబాహుతోడుగాఁ
"దల్లి ని'ఁజంపి దాశరథి ధాత్రివెలిఁగెను సూర్యతేజుఁడై"

42. శ్రీ B. A. R. సోమయాజులు, టి కొత్తపల్లి.

అండజయాన! నీవలపునందగరక్తిమలేకకాదు, నొ
మ్ముండకకాదు, వెతొకతెనొందఁగ బుద్ధియుఁబుట్టికాదు, నీ
యందితనమ్మటన్న విని లేపవచించె 'నపేత నీతిమత్
"పండితు'లైన వారలకబద్ధములాడుట భావ్యమేకదా!"

43. శ్రీ T. ప్రభాకరం, వీరవల్లిపాలెం.

వేళయుఁబాళయన్నది వివేచనసుంతయులేకయున్న, కల
కాళి ప్రభూత కామమునఁగాంతువిఁజేరి రమింపఁగోరెను
ద్వేల మహానుభూతి నునుతేనెల సోనల నందఁగోరి, 'కం
"కాలుని'ఁజూడఁగామినికిఁగామము పుట్టెను కాళరాత్రిలోన్"

44. శ్రీ A. సుబ్బారావు, ముక్తేశ్వరం.

అనశినాహితాంబుజ హితాక్షుఁడు నొక్కటఁబక్షపాతియై
పూవిమునీశ్వరుండొసఁగుఁబుష్పము రుక్మిణికిచ్చెనొరు, య
ద్దానికిసైచియుంటినిది ధర్మమె, యాయపహాస్యమేలనో!
"లేనిది లేకయుండ సరిలేమలు నవ్వుటయున్ దటస్థమా"

45. శ్రీ G. R. K కుమారం, కొండుకూరు.

విష్ణుఁడు మాఱురూపమున విజ్ఞతనాపదునారువేలరో
చిష్ణులఁజిష్ణుఁడౌచు వివశీకృతుఁడై శిఖిపింఛమౌళి బ్రా
జిష్ణుఁడు ధర్మతత్త్వమునఁజేరికచేయుట ముక్తినిచ్చుచే
"కృష్ణుఁడు బ్రహ్మచారియట గీమున భార్యలనేమిసేసెనో!"

---

46. శ్రీ S. M. V. R. G కృష్ణస్వామి, అమలాపురం.

శుచిసాహస్రము మిన్నుముట్టినదియో। చోద్యమ్ముగా సూర్యుఁడే
యచలుండౌచును నాతపప్రసరణవ్యాపారమున్ బూనెనో
విచలద్గాత్రి హిడింబ గాత్రమునఁబెన్వ్యేకుల్ జనింపంగఁ ద
"త్కుచవస్త్రమ్ము పరిత్యజించి సతితాఁగోరెన్ దమిన్ మామనున్"

---

47. శ్రీ రేమిళ్ళ రామసూర్యనారాయణ, దేవగుప్తం.

బుద్ధియ మానవాళికినిఁబున్నెము పాపము నంటఁగట్టు సం
బద్ధముగాదె, శిష్టజనవైరము వెంబడి సాగిపోవఁగా
శ్రద్ధను బొందునాఁడు విలసన్మతులెవ్వరుమెత్తురాకొకో! 'దు
"ర్బుద్ధికి' బుద్ధిలేదని ప్రబుద్ధుఁడు చెప్పఁగనొచ్చినారహో!"

---

48. శ్రీ గరిమెళ్ళ సోమయాజిశర్మ, అవిడి:

చెండ్లవోలె రాలనెత్తి శ్రీకరాబ్ధివైవఁగా
బండ్ల బండ రాలుతేలె వారధిన్ ఘటింపఁగా
నిండ్ల రాక్షసాళి దుఃఖమెసఁగి మున్గిపోవఁగా
"బెండ్లు మునిఁగె గుండ్లుతేలె వేడ్కఁజూడ వేలుపుల్"

---

49. శ్రీ పెన్మెత్స బలరామరాజు, అల్లవరం.

నీలావణ్యము నీవమెచ్చుటయుఁగానీ, మేమువెన్నంటుచున్
గాలంబంతయు మెచ్చుకొంటయునా సంకల్పింపఁగాఁబోకుమా!
లోలన్ ధర్మయశోంగనాచయముతోఁ గ్రీడింపఁజెల్లున్ 'దలం
"బ్రాలన్'గాంతలపైని వోయుటయె కర్తవ్యమ్ముగా నెంచుమా"

---

50. శ్రీ అల్లంరాజు కామేశ్వరశర్మ, కేశనకుర్రు.

సంకల్పించితివేమొ యానమునకున్ సన్నద్ధవై యుంటివో
సంకేతమ్ము గ్రహించినాఁడ ముఖసంస్కారమ్ము గావింపవే
శంకాతంకము లేక వేచుమిట శీర్షస్నాతవై యుంట 'నీ
"రింకన్' గుంకుమబొట్టుపెట్టకుము తన్వీ! ఫాలభాగమ్మునన్"

వర్ణనలు

1. శ్రీ పాముర్తి రామారావు, నరసాపురం.
విషయం : 'వెంపరాలవారి కవితా వైభవం'—

చక్కని సంస్కృతుల్ గురియు శారద తమ్ముఖరేఖ శోభిలన్
మిక్కిలి భక్తి పెద్దల సమీకరణంబున భాషణమ్మునన్
దక్కనియుక్తి పాణిని పతంజలి నాలుక తొంగిజూడ స
మ్యక్కవితార్థ శబ్ద నిచయమ్మది దక్కెను వెంపరాలకే ॥

2. శ్రీ కోట వేంకటలక్ష్మీనరసింహమూర్తి, చించినాడ.
విషయం : 'అవధానసభ' –

సంస్కృతాంధ్రములందు సర్వకాలములందు
కృషిచేసి యెదిగిన ఋషులుగలరు
ప్రాపంచికాలోక పర్యవేక్షణలందు
మసలుకొన్నట్టి తాపసులు గలరు
అవధానములయందు నభ్యాసములతోడి
యనుభవాస్పదులైన మునులుగలరు
విద్యతోబాటుగా వినయసంపదల సం
గతిపెంచుకొను బృహస్పతులుగలరు
అట్టి కోనసీమను నిలిచి యార్యజనులు
ప్రోత్సహింపంగ యిష్టికై పూనియుంటి
ఆప్తజనులార, హితులార. యార్యులార ॥
విజయవాణి వరింప దీవింపుడయ్య ॥

3. శ్రీ ఆసు రాజేంద్ర, అమలాపురం.
విషయం : 'శ్రీశ్రీ గొప్పదనం'

శ్రీరంగంబున శ్రీనివాసహృదయశ్రీగాంచి మేల్గాంచి వి
ద్యారాకేందులు గాక తప్పదెవరే తథ్యమ్ము వైప్లవ్యసం

భారమ్మున్ బొవరింపగాఁదగిన సన్మాన్యుండు ధీమూర్తి సం
చారమ్మున్ ప్రకటింపగాఁగలదు నిచ్చల్ కీర్తియే భాగ్యమై

4. శ్రీ సవేరా, అల్లవరం.
విషయం : 'శ్రీలంక సమస్య' –

శ్రీలంకన్ జయవర్ధనుండు ప్రభువై చెన్నొంది తామిళ్యమున్
గోలాంగూల సమూహమై యచట చీకున్ బొంద రాజీవుడి
వ్వేళన్ రామగుణాభిరాముడయి యుర్వీ ప్రాంతమందెచ్చటన్
జాలన్ ధర్మము నిల్పగాఁగలదు నిచ్చల్ రావముల్ మాన్పుచున్

5. కుమారి రత్న, నరసాపురం.
విషయం : 'కొత్త ఆవకాయ' –

ఆశుకవితయందు నవధానములయందు
రసముకల్గి తీపి నెసగజేయు
క్రొత్తయావకాయ కొంత ఘాటును గల్గి
జంటయైనయెడల పంటవిందు.

6. కుమారి కాత్యాయని, నరసాపురం.
విషయం : 'కొబ్బరిఆకులనుండి జారు నీటిబిందువులు'—

కోనసీమ కొబ్బరాకుగూడి వర్ష బిందువుల్
మేనదాల్చు ప్రకృతికాంత మేని ముత్తెపున్ సరుల్
కానవచ్చినట్టులుండె కవులకెంత భాగ్యమో
ధ్యానమగ్నులౌచు జేయ నంతులేని వర్ణనల్.

7. శ్రీ నడిమింటి సర్వమంగళేశ్వరశాస్త్రి.
విషయం : 'రాధాకృష్ణుల పరిణయం' –

రాధను నేను భక్తి భరరాజిత చిత్తను నేను నిత్యమా
రాధన సేయుదాన కనరాయని వేడిననాడు కూర్మిమై
శోధన జేసియాపరిణయసుందరి మందిరమందు జేరె యా
రాధనసేయువారలనురమ్మున దాల్చును దైవమెప్పుడున్.

8. శ్రీ కె. సూర్యనారాయణశర్మ, గంగలకుర్రు.

విషయం : కౌరవపాండవులు సంధిచేసికొన్నట్లయితే కృష్ణుని మానసిక స్థితి.

మంచియు చెడ్డయుంగలసి మమ్మొకపక్కకునెట్టివైచి వా
మ్మంచును పల్కఁ చేయదగినట్టిది కర్జములేదు మాకికన్
మించిన పాపభారమది మేదిని యెవ్విధిమోయగల్గు ని
ర్వంచితకాగ భూవనిత బాపురె వేరొకరూపుదాల్తునే?

9. శ్రీ ఎమ్. వి ఎల్. నరసింహమూర్తి, అమలాపురం.

విషయం : స్వర్గంలో రంభాద్యప్సరసల పాశ్చాత్యనృత్యంచూస్తే కల్గే అనుభూతి.

సశరీరుండునుగాగ శక్తిమెయి నే స్వర్గంబు దర్శించి సా
రసనేత్రల్ ఘళి నాట్యమాడ పదసంరంభమ్ము వీక్షించి సం
తసముంబొందెదనంచు నెంచితిగదా నాట్యమ్ము పాశ్చాత్యపున్
పస నార్జించెను నాకువద్దికను స్వప్నంబన్నదే నాటికిన్.

10. శ్రీ కూచిభొట్ల సత్యనారాయణ, విలసవిల్లి.

విషయం : 'నాటి నేటి రామరాజ్యస్థితి' -

రాముండయ్యెడ రాజ్యమేలుతటి భద్రమ్మయ్యె నిత్యమ్మునీ
రాముండియ్యెడ రాజ్యమేలు తటి భద్రమ్మా వికల్పంబు నా
రామమ్మందున పూలవాసనల బోలన్ ధర్మసంపత్తి ప్ర
జ్ఞామాధుర్యము నాల్గురెండనుచు లెక్కన్ సాగె లెక్కింపగన్

11. శ్రీమతి వాడ్రేవు శారద.

విషయం : 'త్రివేణి' సంస్థ -

స్వరసంధానము సందడింప హృదయస్థానమ్మునన్ వల్లకీ
వరనాదమ్మును కింకిణీస్వనము దీవ్యచ్ఛక్తి సాహిత్య సం
భరమున్ పుల్కలు మొల్కలెత్త హృది సమ్మానమ్ముగావింప, సు
స్థిరమై శాశ్వతమై 'త్రివేణి' యిలపై చెన్నొందునాబ్రాహ్మమున్.

12. శ్రీ కె. వి. ఎస్. చిదంబరరావు, జనుపల్లె.
విషయం : సినిమా పాటలలో అనౌచిత్యం –

చలనచిత్రములందున చలనమంది
పోయె సాహిత్యమెప్పుడో బూజుపట్టి
కలిమిగోరుచు చెప్పెడికైతగాని
కైతలందున బలిమిని కానగలమె?

13. శ్రీ కజ్జా వీరభద్రం, అమలాపురం.
విషయం : శ్రుతిలయలనుగురించి —

శ్రుతి సౌభాగ్యముగా లయాన్వితముగా శోభిల్లు సంగీతసం
గతి యౌన్నత్య విశేష సంగతియు వీకన్సాగి సన్మార్గసు
స్థితి కల్గన్ నడయాడునంతదనుకన్ చేగొంట తథ్యమ్ము హా
రతులన్ బూని జనాళి వేలుపులకుల్లాసంబు కల్గించుచున్

14. శ్రీ జి. బాలసుబ్రహ్మణ్యేశ్వరశర్మ
విషయం : వీణవాయిస్తున్న స్త్రీని శ్రీనాధుడై వర్ణించుట -

ఓతలిరాకు బోడు దొరకొజ్జనపుం సొగసున్ వెలార్చు సం
గాతపుగాణ బాణవె ఒకానొకమాట కవిత్వసంగతిన్
చేతము బూనెనేని వివశీకృతులై తనివోవగావలెన్
చేతలు మీకు వింతియ రచింతము జంటగసత్కళాస్థితిన్

15. శ్రీ కొల్లూరి సత్యనారాయణశర్మ, అమలాపురం.
విషయం : 'గ్రీష్మంలో స్త్రీ సంభోగం' -

చలికాలమునందున నె
చ్చెలి చన్గవ మర్మురముల చెలిమిని గాంచున్
బలిమిని వేసవియందున
కలిగించును చందనముల కమ్మందనముల్

16 శ్రీ యు. ఎస్. శర్మ, అమలాపురం.

విషయం ; త్యాగయ్య ఎందరో మహానుభావులు, అందరికీ వందన
ములు. అన్నాడు — మరి మీరేమంటారు ?

భావకవికోటికై భావవందనములు
సరసకవి కోటికై రస చందనములు
నెసగు విప్లవకవులకు నెజ్జినతులు
కవులకందఱకును గూడ కవననుతులు

17. శ్రీ నూకల కామేశ్వరరావు, అల్లవరం.
విషయం : భరతుడు లక్ష్మణునికంటె గొప్పవాడు -

భరతుని మించగాగలుగు భాగవతోత్తముడెందు నేనిను
ర్వరఁగనిపించునే తనకు రాజ్యము లేదొక సేవమాత్రమే
సరసతజేరు లక్ష్మణుడు సాగిలిమ్రొక్కను సర్వరాజ్యసం
భరమును వీడునా భరతవల్లభుడొక్కడె వల్లభుండగున్

18. శ్రీమతి కమలాదేవి, పాలకొల్లు.
విషయం : 'అరుణోదయంలో చీకట్లు' —

బానిసత్వములో మున్గు భారతాంబ
యర్ధరాత్రిన స్వాతంత్ర్యమందె నిదియ
యుదయమగుగాక చీకటి కదలకున్కి
నేటికిని నయ్యిరులు మాకు నిలిచిపోయె

19. శ్రీ ఎన్. రామకృష్ణారావు, దేవగుప్తం.
విషయం ; 'ఉల్లి చేసిన మేలు తల్లి చేయదు' —

పలికెదనొక్కమాట ఒక పట్టున ప్రాశనచేయువేళలో
దెలియుము వైద్యతత్త్వముల తీఱికవేళలభించువేళ ని
చ్చట భుజియింపుమయ్య విలసన్మతి నీవూరనోనమెప్పుడున్
అలపునుమాపి నీదు హృదయమ్మునమేలిమి గూర్చు నమ్ముమా ।

20. శ్రీ కె. ఉదయశంకర్, కోటిపల్లి.
విషయం : 'వేమన ఆటవెలదిపై'—

ఆటవెలదియైన యాడుచు నాడించు
సరసులగుట దాని వరయ గలరు
ఏది పల్కగాక యెట్లు పల్కనుగాక
విశ్వదాభిరామ వేమఘనుడు

21. డా॥ ఎ. రాజకుమారి, రాజోలు.
విషయం : ప్రభుత్వ ఆసుపత్రి వెళ్ళవలసివస్తే రోగి మానసికస్థితి.

"ఇంకను కొంతకాలము వసింపగ గోరితి భూమిపైన నా
కింకరులైన ప్రాణములె కేవలమున్ గ్రహియింతుర్రిగాని ని
శ్శంకగ వెజ్జులెప్పుడును సంపద ప్రాణముగూడదోచునా
వంక ప్రభుత్వసంస్థలకు పారము కల్గునెదోచివేయుటన్

22. శ్రీ సి. హెచ్. మురళి, అమలాపురం.
విషయం : 'ప్రముఖ శతావధానులను గూర్చి' —

పరపు కవిత్వవైఖరికి పట్టముగట్టిన సత్కవీంద్రులై
వరలు శతావధాన రసవైభవమాంధ్రికి పంచియిచ్చి సు

స్థిరతరభావసంపదలఁజేకొవి కీర్తిగడించినట్టి యా
తిరుపతి వేంకటేశ కవి ధీరుల కొల్తు రసప్రసిద్ధికిన్

23. శ్రీ వై. రాంబాబు. అమలాపురం.
విషయం : వరదగోదారిని గూర్చి.

కదలిపేనిపైని కన్ను వేసినదేమొ
పొంగి ఁయావనమ్ము పొరలిపోయె
పొంగి పొంగిమమ్ము ముంచి వేసిన దాయె
వరద వరద యాచుపదములిడుచు

24. శ్రీమతి వారణాసి జానకీదేవి, అమలాపురం.
విషయం: ఆడవాళ్ళు గృహంలో చేసే అష్టావధానంగురించి

అకటవధానమన్నయది యాడుదిపుట్టుకతోడనేర్చె నా
రకపిలువంగజూచు తనరాజును పిల్లలు నత్తమామలున్
ఒకపరిశాకపాకముల నొద్దికగా ఘటియించుచుండునా
లికి యవధాన తత్త్వము ఫలించినదో సహజాతమైయిలన్

25. శ్రీ నేమాని నారాయణమూర్తి, నేదునూరు.
విషయం : తోటకూరగింజపై శార్దూలము.

సారార్థమ్మును జెప్పుచుంటి కడువిస్తారంపు విశ్వమ్ములో
జేరున్ దా పరమాణురూపుడగు రాజీవాక్షుడౌన్నత్యసం
భారుండై వననాశాక బీజమును సమ్మానించి వ్రాకుత్తు నా
తీరున్ జూడగ చిన్న సౌఖ్యమిడగా దేహానకున్ బెద్దయే.

★:★

శతావధాన సారస్వత క్రతువుకు

ఆర్థిక సహాయం చేసిన వదాన్యులు

		రూ॥లు
1	శ్రీ గాలిదేవర రామకృష్ణారావు, కొత్తపేట.	1,116
2	ది కోకోనట్ మర్చంట్స్ అసోసియేషన్, అంబాజీపేట.	1,116
3	శ్రీ నడింపల్లి వెంకటపతిరాజు అండ్ సన్స్, కోడూరుపాడు	1,000
4	,, సలాది అచ్చయ్య, అనాతవరం	583
5	,, వరదా సత్యనారాయణమూర్తి అండ్ అదర్స్, అనాతవరం	558
6	,, కర్రా పల్లయశర్మ అండ్ సన్స్, కేశనకుర్రు	558
7	,, దొమ్మేటి సాహెబునాయుడు, బోడసకుర్రు	500
8	,, డాక్టర్ కూరెళ్ళ హరిహరస్వామి, అమలాపురం	500
9	,, కూచిమంచి బాలకృష్ణమూర్తి, అమలాపురం	500
10	,, డాక్టర్ పి. చిరంజీవిరాజు, డాక్టర్ పి. సత్యవతి, అమలాపురం	300
11	,, రేఖపల్లి శీతారామయ్య, అమలాపురం	300
12	,, గుత్తుల నాగరాజారావు, కె. జగన్నాధపురం	200
13	శ్రీమతి గుత్తుల కాశికాంబ ,,	200
14	,, దొమ్మేటి దుర్గాయమ్మ, బోడసకుర్రు	200
15	శ్రీ భూపతిరాజు సుబ్బరాజు (సుదర్శనబాబు), ఐ. పోలవరం	200
16	,, డాక్టర్ కె. సుబ్బారావు, ముంగండ	150
17	,, డాక్టర్ జె. వి. ఎస్. నరసింహభానో, పేరూరు	125
18	,, జె. వి. జి. కృష్ణాజీభానో, పేరూరు	125
19	,, జె. వి. శ్రీనివాసభానో, పేరూరు	125
20	,, ఎమ్. శ్రీరామ్, కె. జగన్నాధపురం	116
21	,, పి. రామారావు, ,,	116
22	,, గుత్తుల చినగోపాలకృష్ణ, ,,	116
23	,, కళా అయ్యపశర్మ, అడ్వకేట్, అమలాపురం.	116
24	,, డాక్టర్ బి. వరహాలు, అల్లవరం	116
25	,, మంథా రాంబాబు, పేరూరు	116
26	,, శిరంగు సత్తిరాజు, సూదాపాలెం	116
27	,, బలభద్ర శ్రీరామచంద్రమూర్తి, భట్నవిల్లి	116

28	శ్రీ శేఠ్ శాంతిలాల్, అమలాపురం	116
29	,, నంద్యాల చలమయ్యనాయుడు, గూడాల	116
30	,, బచ్చు విశ్వనాథం ముక్కామల	116
31	,, ఆకెళ్ళ సత్యనారాయణమూర్తి (చిననాని), ముక్కామల	116
32	,, పుల్లెల లక్ష్మీనారాయణ, ఇందుపల్లి	116
33	,, దాట్ల వెంకటపతిరాజు, కేసనకుర్రు	116
34	,, కొల్లూరి చినబాబు, అమలాపురం	116
35	శ్రీమతి దొమ్మేటి వసుంధరాదేవి, బోడసకుర్రు	116
36	,, నంబూరి ఉషారాణి, కౌన్సిలర్. అమలాపురం	101
37	శ్రీ నడింపల్లి రామభద్రరాజు, కోడూరుపాడు	100
38	,, వేటూరి భాస్కరరామసుబ్బారావు, ముక్తేశ్వరం	100
39	,, అయ్యగారి సూర్యసుందరం, నరేంద్రపురం	100
40	,, జె. చంద్రశేఖర్, ముమ్మిడివరం	100
41	,, దొమ్మేటి శ్యాంప్రసాద్, బోడసకుర్రు	100
42	శ్రీమతి దొమ్మేటి మాణిక్యం. ,,	100
43	శ్రీ అడ్డాల సూర్యనారాయణమూర్తి అయినవిల్లి	100
44	A. C. T. O. అమలాపురం.	100
45	శ్రీ గొర్తి కృష్ణబ్రహ్మం, మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు, వేమవరం	100
46	టెలిఫోను ఎక్స్చేంజి ఉద్యోగస్థులు. అమలాపురం	60
47	శ్రీ డాక్టరు పోలిశెట్టి గణపతిరావు, అమలాపురం	58
48	,, దొమ్మేటి వెంకట్రావు, గోపాల్ బిస్కట్స్ కంపెనీ, అమలాపురం	58
49	,, నరహరశెట్టి వెంకటరావు, అయినవిల్లి	58
50	,, విళ్ళ సత్యానందం, అయినవిల్లి	58
51	,, కొత్త విజయభాస్కరరావు, అయినవిల్లి	58
52	,, నంబూరి సర్వేశ్వరరావు, అమలాపురం	58
53	,, జి. వి. నాగేంద్రరవిప్రసాద్, కె. జగన్నాధపురం	58
54	,, ఎమ్. వెంకట్రాజు, కేశనకుర్రుపాలెం	58
55	,, నముడూరి అచ్యుతరామయ్య	58
56	,, గుత్తుల శ్రీహరిరావు, కె. జగన్నాధపురం	58
57	,, సి. హెచ్. బాపేశ్వరశర్మ అండ్ అదర్స్, గంగలకుర్రు	58

58 శ్రీ లక్ష్మీగణపతి పవర్ ప్రెస్, గంగలకుర్రు 58
59 ,, డాక్టర్ కె. సూర్యనారాయణమూర్తి, పుల్లేటికుర్రు 58
60 ,, చేకూరి వెంకటరాయపరాజు, 58
61 ,, శిరం సూర్యనారాయణమూర్తి అండ్ సన్స్ అమలాపురం 58
62 శ్రీమతి పోడూరి సూరమ్మ, అమలాపురం 58
63 శ్రీ అకె సత్యనారాయణ, అమలాపురం 58
64 శ్రీ రామకృష్ణా శిల్కు ప్యాలెస్, అమలాపురం 58
65 శ్రీమతి జి. సూర్యకాంతం, అమలాపురం 58
66 శ్రీ కొత్త పుల్లయ్య అండ్ వెంకట్రావు, కొత్తపేట 58
67 ,, ఎస్. లక్ష్మీనారాయణరావు, కొత్తపేట. 58
68 ,, ఎమ్. సత్యనారాయణమూర్తి, కె. జెగన్నాధపురం 58
69 ,, పోలిశెట్టి సాంబశివరావు, గూడాల 50
70 శ్రీమతి బిక్కిన శారద, రాజోలు 50
71 డాక్టర్ ఎ. రాజకుమారి, రాజోలు 50
72 శ్రీ గారపాటి లక్ష్మణరావు, అమలాపురం 50
73 స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమలాపురం 50
74 శ్రీ డాక్టర్ పి. కొండలరావు, అమలాపురం 50
75 ,, పి. సత్యనారాయణమూర్తి, అమలాపురం 50
76 ,, గుత్తుల గోపాలకృష్ణ. కె జగన్నాధపురం 50
77 ,, పాలగుమ్మి సూర్యారావు, అడ్వకేట్ అమలాపురం 50
78 శ్రీమతి జి. వి. రమామణి, హైదరాబాదు. 50
79 శ్రీ గుత్తుల నాగేశ్వరరావు, కె. జగన్నాధపురం 50
80 శ్రీమతి దొమ్మేటి కృష్ణవేణి, బోడసకుర్రు 50
81 శ్రీ భూపతిరాజు వరహాలరాజు, కేశనకుర్రు 50
82 ,, దంతులూరి వెంకట సూర్య సత్యనారాయణవర్మ, వడపల్లి 50
83 ,, చేకూరి అంజనేయులు 50
84 ,, మంగిపూడి ఎస్. వి. శేషాద్రి, గంగలకుర్రు 50
85 ,, వక్కలంక కైలాసనాధశర్మ, పుల్లేటికుర్రు 50
86 ,, ఎర్రాప్రెగడ సూర్యప్రకాశరావు, అంబాజీపేట 50
87 ,, సాంబమూర్తి, ఏజెంట్, ఆంధ్రా బ్యాంకు, కొత్తపేట 50

88	శ్రీ అకొండి సత్యనారాయణశాస్త్రి, ఐ. పోలవరం	30
89	,, యర్రమిల్లి నాగేశ్వరరావు, అమలాపురం	25
90	,, పేరి విశ్వనాథం, అమలాపురం	25
91	,, డి. వి. చైతన్య సత్యనారాయణ మెడికల్ స్టోర్సు, అమలాపురం	25
92	,, శ్రీఖాకోళపు విశ్వనాథం, కొత్తపేట	25
93	శ్రీ లక్ష్మీనరసింహ ట్రేడింగ్ కంపెనీ. గోగనమఠం	25
94	,, జి. సూర్యనారాయణ, ముమ్మిడివరం	25
95	,, కాంతి జ్యూయలరీస్, అమలాపురం	25
96	,, ఎమ్. పి. రంగారావు, అమలాపురం	25
97	,, శిష్ట్లా సూర్యనారాయణ, కౌన్సిలర్, అమలాపురం	25
98	,, సూర్య మెడికల్ స్టోర్సు, అమలాపురం	25
99	శ్రీమతి వి. వెంకటలక్ష్మి, అమలాపురం	25
100	శ్రీ ఎర్రమిల్లి నారాయణమూర్తి, అమలాపురం	25
101	శ్రీ సత్యనారాయణ విలాస్ (డీలక్స్ హోటల్) అమలాపురం	25
102	హోటల్ పాండురంగ, అమలాపురం	25
103	శ్రీ వేమూరి రామకృష్ణశాస్త్రి, హైదరాబాదు	25
104	,, అయ్యగారి శ్రీరామచంద్రమూర్తి, పుల్లేటికుర్రు	25
105	,, పి. శ్రీరామచంద్రశాస్త్రి. ముంగండ	25
106	,, కె. బి. కృష్ణప్ప, ముంగండ	25
107	,, వక్కలంక భీమశంకరం	25

ఇరవై అయిదు రూపాయలలోపు ఇచ్చిన వదాన్యులకు యీ శతావధానంలో భోజనాలకు వందకిలోల బియ్యం ఇచ్చిన శ్రీ గుత్తుల వెంకటేశ్వరరావు (కె. జగన్నాథపురం) గార్కి పృచ్ఛకులకు కలాలు, పుస్తకాలు ఇచ్చిన శ్రీ వి. జి. యస్. పబ్లిషర్సు (అమలాపురం) వార్కి, హిమ్మత్ కూల్ డ్రింక్సు వార్కి, కృతజ్ఞతలర్పిస్తున్నాం.

—మీ

త్రివేణి

"భారతీపుత్ర" "శతావధాన సార్వభౌమ"

శ్రీ కడిమిళ్ల వరప్రసాద శతావధానికి

శతానేక వందనములతో

పరమాశ్చర్యముగా వధానము శతప్రఖ్యాత సంఖ్యావ దు
ద్ధుర సంప్రశ్న సముద్ధరమ్ముగను, సద్యోవిస్ఫురద్యుక్తిమ
త్సరసప్రజ్ఞను సల్పినాఁడవు, రస వ్యాపారు లానౌననన్
జిరమున్ వర్ధిలు మా ప్రసాద! కవితా శ్రీ మద్వధానమ్ములన్।

చెళపిళ వేంకటేశ కవి శేఖరులీ యమలాపురాన, నిం
పులు దళుకొత్తగా నెపుడొ పూర్వము తాము శతావధానమున్
సలిపరటందురియ్యెడఁబసందుగ నీవును నూరు మందికిన్
బలుకుటలప్పగించుటలు భాసిలుగాక చరిత్ర ధర్మ్యమై॥

కంటికికానుపించని యొకానొక దివ్య మహాస్స్వరూపులా
జంటకవుల్ యదార్థము ప్రసాద కవీంద్రుఁడ! నిన్న నేడు నీ
మంటపమందు సంబరముయైనల రారిరి. ధన్యమయ్యె నీ
దంట తనమ్ము - కల్గుత శతాయువు నీదువధాన లక్ష్మికిన్॥

త్రివేణి
నృత్య గీత, సాహిత్య కళావేదిక
అమలాపురం.

ఆశువులో పాల్గొన్న పృచ్ఛకులు...

1. శ్రీ పామర్తి రామారావు
2. ,, కోట వెంకటలక్ష్మీనరసింహం
3. ,, ఆసు రాజేంద్ర
4. ,, సవేరా
5. కుమారి రత్న
6. కుమారి కాత్యాయని
7. శ్రీ నడిమింటి సర్వమంగళేశ్వరశాస్త్రి
8. ,, కె. సూర్యనారాయణశర్మ
9. ,, M. V. L. నరసింహమూర్తి
10. ,, కూచి సరస్వతీ సాయిశంకర్
11. ,, కూచిభొట్ల సత్యనారాయణ
12. శ్రీమతి వారణాసి జానకీదేవి
13. ,, వాడ్రేవు శారద
14. ,, కమలాదేవి
15. శ్రీ కె. వి. యస్. చిదంబరావు
16. ,, కర్రా వీరభద్రం
17. ,, చిక్కం పద్మనాభరావు
18. ,, జయంతి చిదానందప్రసాద్
19. ,, కొల్లూరి సత్యనారాయణశర్మ
20. ,, U. S. శర్మ
21. ,, నూకల కామేశ్వరరావు
22. డా॥ బి. వి. రమణమూర్తి
23. ,, బి. శ్యామలరావు
24. శ్రీ ఉష శ్రీ
25. ,, రావూరి వెంకటేశ్వర్లు
26. ,, ద్వా. నా. శాస్త్రి.

"మధురకవి" "అవధానిశేఖర" "అవధాని సమ్రాట్"

(శతావధాన మహోత్సవ అధ్యక్షులు)

శ్రీ రావూరి వేంకటేశ్వర్లు – కొవ్వూరు.

—.•—

శిష్యుఁడు పర్యవేక్షకుఁడు; శిష్యుఁడు సేయు వధానమున్ గలా
ప్రేష్యము మీ త్రివేణిసభ శ్రేష్ఠులు ప్రీష్టులు సూడగా మహా
భాష్యము బోధసేయుతటి భాగ్యముపట్టెను నాకు సత్యభా
భూష్యత మీరుగూర్చుట నపూర్వముదమ్మునఁగందళించితిన్

మీయాతిథ్యము నందులోపమొకఁడే మీలేమియేలోపమై
మాయాంతర్యము లోతులన్గిలకరింపన్ బుల్కరించెన్మన
శ్రీ, యాత్మీయత పువ్వుగట్టి కవితాశ్రీదేవికిన్ యోగ్యమై
తీయంబై యెదకింపునించెనది శాస్త్రీయంబు సత్కారమున్.

శ్రీ ఉషశ్రీ - విజయవాడ.

భగవద్దత్తమైన ప్రతిభతో బహుముఖీనమైన ప్రజ్ఞా ప్రదర్శనతో అవధానవిద్యను ప్రదర్శించిన చిరంజీవి వరప్రసాద్ మరోసారి దివిజ శతావధానుల కీర్తికాంతను చేపట్టగలడని ఆశిస్తున్నాను -

ఆకాంక్షిస్తున్నాను....



డాక్టర్ బేతవోలు రామబ్రహ్మం

ఎం.ఎ. పిహెచ్. డి.

రీడరు, తెలుగు విభాగం

నాగార్జున విశ్వవిద్యాలయం

షట్పది

చెళపిళ వేంకటేశకవిశేఖరులీ యమలాపురాన నిం
పులు దళు కొత్తగా నెపుడొ పూర్వము తాము శతావధానమున్
సలిపిరటందు రీవునిట సభ్యులుమెచ్చగ నూరుమందికిన్
పలుకుట లప్పగించుటలు భాసిలుగాక చరిత్రి ధర్మ్యముల్
    పలికిన పల్కులెల్ల నెటి పద్దెములై వికసించి మించగా
    లలిత విధావిభానురవిలాససమంచిత గాంగనిర్ఝరీ
    తులిత వచోఽనుభావములతో నవధానముచేసినాడవో
    సలలితరూపవై భవ! ప్రసాదు! జయోఽస్తు యశోఽస్తు నీకికన్
రావూరి వేంకటేశ కవిరాజగురుండని పల్కినావు సం
భావితమయ్యె సోదరత. భావియుగంబిక నీదినాది అం
ధ్రావళి మోదముంబొరయ నాశుకవిత్వమహత్త్వవైఖరిన్
ప్లావితముం బొనర్తు మిక రమ్ము కరమ్ము నురమ్ము గల్పుచున్
    అళువుగాగ పద్దెములనల్లుటయందునుగూడ నీవు న
    భ్యాసవశాన సత్కవితభాసిలపల్కితివో ప్రసాదు సే
    బాసని మెచ్చినారలు సభాసదులెల్లరు ధన్యుడై తివా
    వేశకవిత్వవైఖరికి విశ్రుతకీర్తిని నించి మించుమా!
లక్షలనీయనయ్యె రమలాపురమందలి పౌరులంచు సం
వీక్షణ నెంచబోకుముసుమీ! గుణధాములు ప్రష్టలైరి నీ
శిక్షణబట్టిచూచిరి వశీకృత చిత్తులు మెచ్చిరింక న
బ్జాక్షికి వాణికిన్ పసిడిపల్లకి మోయర! నా సహోదరా!
    నీయవధానయజ్ఞమును నిర్వహణంబొనరించినాడ, వ
    త్స్యాయతమైన నీ ప్రతిభ "నక్షరశః" తిలకించినాడ వో
    హోయని మెచ్చినాడ నొకయూపున పద్దెములిచ్చినాడ దీ
    ర్ఘాయువు భోగభాగ్యములునందుమ! సత్కవనంబు చిందుమా!

అభినందన చందనం

'సహజకవి' చోట్నీరి శ్రీరామమూర్తి
అమలాపురం.

శా॥ శ్రీగౌరీ కరుణా కటాక్షవిలస, ద్దృష్ట్యంబు జాతంబులున్,
శ్రీగాఢాంచిత, సత్కృపార్జిత, ఘనశ్రీయుక్త, హస్తాబ్జముల్,
వాగబ్జాత విలోచనా, గురు కృపా, భాస్వన్ముఖాంభోజమున్,
రాగస్ఫూర్తి, వరప్రసాదు, నెపుడున్, రంజింపఁజేయున్, భువిన్

తే॥ భారతీపతి, సత్కృపాగరిమవలన,
"భారతీపుత్రు"డనియెడి వాసిగాంచి,
పుట్టుపెట్టులు, రెండును, పట్టువడఁగ,
ధర,వరప్రసాదసుకవి, ధన్యుఁడయ్యె:

కం॥ ప్రాయమున, ఁజిన్నవాడై
ధీయుక్తినిఁ బెద్దయగుచు, ఁదేజము గొనుచున్,
శ్రేయము గొనుచును, దనరెడి.
యీ యువకుడు, శతవధాని, యేపొందువిలన్:

శా॥ ఏనాడో, పొనరించినారు, కవితాహేవాక, సంపత్తితో,
నానాస్థానములందు, ఁదిర్పతి కవుల్,నా, విందుమేకాని, మే,
మేనాడున్, గనలేదు, మాకునిచటన్, హెచ్చైన మోదంబుతో
గానన్ జేసె, శతావధానగరిమన్, గడిమిళ్ళ, శోభిల్లఁగన్:

కం॥ కడిమిళ్ళ వంశవారధి,
ఉడుపతియై, శాఁబ్రసాదుఁడూర్జిత తేజం
ఉడరఁగ, ఁబవలును, రేయియు,
బుడమిని. వెలుగంగఁగలఁడు, పూర్ణాయువునై:

శతావధాన ఆదాయవ్యయ వివరాలు

	రు. పై.	రు. పై.
మొత్తం వసూళ్ళు	16,681-00	
ప్రయాణపు ఖర్చులు (అతిథుల, పృచ్ఛకుల ప్రయాణఖర్చులతో సహా)		1,746-00
తపాలాఖర్చులు		185-55
ముద్రణకు		575-00
మెమెంటోలు		320-00
పూలదండలు, పండ్లు		200-00
బ్యానర్లు, స్లైడ్లు		215-00
టెంట్ హౌస్ (కుర్చీలు, షామియానాలు)		601-00
ఆతిథ్యం		3,000-00
వసతి సదుపాయాలు		567-00
కల్యాణమండపం అద్దెకు		500-00
సన్మానాలు		2,660-00
సభాలంకరణ		600-35
లైటింగ్ & మైక్		900-00
ఫొటోలు		80-00
వీడియో		2,000-00
ఇతరాలు		948-00
	16,681-00	15,098-90
	15,098-90	
నిల్వ	1,582-10	

కోనసీమలో శతావధాన సారస్వత మహాక్రతువును జగజ్జేగీయ
మానంగా నిర్వహించిన నృత్య గీత సాహిత్య కళావేదిక
'త్రివేణి'కి మా హార్దికాభినందనలు!

ది కిరాణా & జనరల్ మర్చంట్స్
అసోసియేషన్ (రిజిష్టర్డు) అమలాపురం.

సీ. "సంగీత సాహిత్య సంబంధ బంధుర
సద్గోష్ఠులొప్పెడి సదనమగుచు
ప్రాచీన నూతన భాసురవ్యాహార
సత్ప్రసంగములొప్పు సదనమగుచు
నిస్స్వార్థ పరమార్థ నిస్తులాశయపర
సత్క్రియలొప్పారు సవనమగుచు
అష్టశతాద్యంబులై యొప్పునవధాన
సత్ప్రయోగములిచ్చు సవనమగుచు

తే. రసికహృదయులు తోడ్పాటు లొసఁగుచుండ
దినదినంబును తనరూపు దిద్దుకొనుచు
వెలయుచున్నది మనయీ "త్రివేణి" యజుని
రాణి,నటరాజు సత్కృపన్ రక్షయిడఁగ !"